పాలకోడేటి సత్యనారాయణరావు

# భాష్పజలం



**2004** మార్చి ...దో తేదీ.

**ఉదయం** ఆరు ఇరవై అయిదు.

టెలివిజన్‌లో వార్తా ప్రసారం అయి **పోయింది**. ప్రత్యేక ప్రాంతీయ వార్తలు. విశేషాలు చదువుతూ చెప్తోంది అనౌన్సర్.

- వేదరామ్ మామూలుగా అయితే **ఇలాంటి వినడు**. కానీ ఆ రోజు టెలివిజన్ **ఆఫ్** చెయ్యక పోవటంతో అదీదాని కార్య**క్రమం** ప్రకారం వస్తుంటంతో వేద**రామ్ అదీ** విన్నాడు. వింటూ వింటూ **పులికి పడ్డాడు**. వచ్చిన వార్త అలాటిదిమరి క్షణం ఆలస్యం చెయ్యకుండా ఇంట్లోకి **పరిగెత్తాడు**.

— **ఇంట్లో**.... అప్పుడే తెల్ల వారింది. **అయినా అందరూ** బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ **ముందు** చేరారు. ఓ పక్క ట్రాన్సిస్టర్, **మరో** పక్క టెలివిజన్‌లు పెట్టేస్తున్నారు. ఎవరూ చెప్పింది వింటున్నట్టు లేదు. **ఎవరి ప్రపంచం వారిది** ఎవరి ఉపన్యా**సాలు వారివిగా ఉంది** పరిస్థితి.

**వేదరామ్** టేబుల్ దగ్గరకు రాగానే, రెండు పావుల చప్పట్లు కొట్టి అన్నాడు. "**అటెన్షన్ ఎవ్విరిబడీ: గుడ్‌న్యూస్ ఫర్ ఆల్:**"

**అందరూ** క్షణం నిశ్శబ్దం పాటించారు.

"**ఇప్పుడే** చెప్పింది అనౌన్సర్-పదింటి **మంచి** "**కవర్**" స్పెషల్ సేల్స్ **ఉందిట-దొంగవ్యాపా**రుల మంచి పట్టు కొన్నవస్తువులన్నీ ప్రత్యేక కౌంటర్లో పెట్టి **అమ్మతారట**....

"**అయితే, నేను వరల్డ్ స్పోర్ట్స్ ఛానెల్**" కొనుక్కుంటాను". అన్నాడు వేదరామ్ పెద్దమనుమడు మనీష్. ప్రపంచంలోఎక్కడెక్కడ స్పోర్ట్స్ జరినా, వాటి నన్నిటినీ స్పెషల్ ఛానెల్స్‌లో ఉపగ్రహం "స్పోర్ట్స్‌ఛాన్" కొనుక్కొంటే తప్ప ఆ ప్రసారాలు చూడటం కష్టం. ప్రభుత్వం పట్టుకొన్న సామానులు అంటే ఇలాటివి తప్పకుండా ఉండి ఉంటాయని మనీష్ నమ్మకం.

"నేను మాత్రం 'ట్యూన్ ట్యూనర్' కొంటాను" అంది వేదరామ్ మనయరాలు వేదవల్లి. ఎలాటి డ్యాన్సులనైనా అదిఉంటే చెయడం తేలిక.

- మనుమలు, మనుమరాళ్లు ఇలాతలక్షో కోరిక బయటపెడు తోంటే క్షణంఆశ్చర్య పోయి ఆతర్వాత అన్నాడు వేదరామ్ నెమ్మదిగా, ఇవన్నీ ఏం కొంటారుగానీ, వీటన్నిటి కన్నా మంచి **అయిటమ్** ఇంకోటి ఉంది. అందరూ వెళ్ళి ఆ క్యూలో నిలబడండి!"

"ఏమిటది ?"

"ఉల్లిపాయలు !"

"ఉల్లిపాయలా?"

"అంటే ఏమిటి తాతయ్యా?"

-వేదరామ్ క్షణం బాధపడ్డాడు- ఎలాటి కాలం వచ్చేసింది! కలలోనైనా అనుకొన్నాడా తాను, తన మనుమలు, మనుమరాళ్ళకు ఉల్లిపాయలంటే ఏమిటో వివరించి చెప్పాల్సి ఉంటుందని!!

"**ఉల్లిపాయలు** అంటే.... అవో రకం కూరగాయల్లాటివే అనుకోండి. ఎంతో రుచిగా ఉంటాయి. ఉల్లిపాయలు లేకుండా అసలు రోజూ మేం అన్నం తినేవాళ్ళమే కాదనుకోండి!"

"రోజుకు ఎన్ని తినాలి?"

"తింటే ఏమవుతుంది ?" ...ళ్ళ ప్రశ్నలు.

వేదరామ్ నవ్వాడు "ఏం ...రా మీకు! ఉల్లిపాయలు గుండ్రంగా ఉంటాయి. పైన పొట్టు ఉంటుంది ఆ పొట్టు ...స్తే ఇక ఉల్లిపాయి తినటానికి రెడీ అవుత ...న్న మాట! లోపల అన్నీ పొరలు పొ...గా ఉంటాయి. ఉల్లిపాయను కోసుకొని తి...చ్చు, అలాగే తినొచ్చు, ఉల్లిపాయలతో ...ను కూరలు, ఉప్మా, పెసరట్టు, ...డి, పకోడి.... అబ్బో ఉల్లిపాయలతో ...సం ఓ వంద రకాల వంటలైనా చేసుక...చ్చు అనుకోండి!"

"ఉల్లిచేసే మేలు తల్లికూడా ...దు అనేవారు ఆ రోజుల్లో!... " వేదరామ్ భార్య మీనాక్షి అంది, ఆరోజుల్ని గుర్తు తెచ్చుకొంటూ-

"మీరంటూంటే గుర్తొస్తోంది ...తగారూ!- మాకు మూడో తరగతి... ఓ పొడుపుకథ ఉండేది-

"చిట్టెడ ...కు బుట్టెడు చీరలు!" ...ని. అంటే, విప్పుతున్న కొద్దీ ఇంకా ...లాపాయలు పాయలుగా విడిపోతూ ...టాయని అర్థం. దీనికి జవాబే ఉల్లిపాయ!"

"అదేనమ్మా, ఉల్లిపాయ!"-

"మరిప్పుడు లేవేమండి!... నేను పుట్టాక ఇంతవరకు అసలు ఉల్లిపాయినే చూడలేదు" అంది వేదవల్లి బాధగా.

"పెద్ద గొప్ప! అసలు నేనే చూడలేదే! నాకన్నా ముద్దేళ్లు చిన్నదానివి, నువ్వు చూసేదేమిటి ఇంక?...." అన్నాడు మనీష్. పద హారేళ్ళ చెల్లెలు వేదవల్లిని వేళకోళం చేస్తూ



"నర్లేందిరా. ఆపు ఇరవై పాతికేళ్ళయిందేమో మేం కూడా అసలు ఉల్లిపాయ అంటూ చూసి, రుచి చూసి. అప్పట్లో అయితే ఎక్కడబడితే అక్కడ బళ్ళమీద పోసి అమ్మేవారు కిలోల లెక్కన. కిలోధర ఎంతుండేది- మహా అంటే అర్ధరూపాయి, కాదంటే అరవై పైసలు అంతే! అర్ధరూపాయి పారేస్తే దాదాపు నలభై యాభై ఉల్లిపాయలు వచ్చేవి."

"మరవిప్పుడు ఏం అయిపోయాయండి ఇపుడు?" వేదవల్లి అడిగింది.

మీనాక్షి నిట్టూర్చి ఊరుకుంది- ఆమెకు ఆక్షణంలో ఉల్లిపాయలతో పులుసు తినాలని ఉంది. బెల్లంవేసి ఉల్లిపాయలు ముక్కలుగా తరుక్కొని పులుసు చేసుకొని. పక్కనే ఉల్లిపాయలు వంకాయలు కలిపిన దండ పచ్చడి ఉంచుకొంటే.... మీనాక్షికి ఆ రుచికే నోట్లో నీరూరింది. కాని ఆ పాత సంగతి గుర్తుకురాగానే కళ్ళల్లో నీళ్ళు వచ్చాయి.

"ప్చ్. ఏంచేస్తాం ఒక్కమాటలో చెప్పాలంటే మీనోట్లో శని ఉందిగాబట్టి.... ఓ పాతికేళ్ళ క్రితం.... అబ్బో, ఉల్లిపాయలకు ఉన్న చరిత్ర అంతా ఇలా కాదులే? ఇంత పెద్ద దేశమా మనది- ఒకసారి ఏకంగా పార్లమెంటు ఎన్నికలు పూర్తిగా ఉల్లిపాయల ధర విషయంలోనే జరిగాయి. అరవై పైసలు కిలోధర ఉండాల్సిన ఉల్లిపాయలు ఏకంగా ఆరు రూపాయలు, ఏడు రూపాయలు అయిపోయింది!....

"ఎందుకలా అయిపోయింది?- మనిష్ ప్రశ్న.

"ఏమోనమ్మా- ఆవిషయం ఎవరికీ తెలియదు. అధికారం ఉన్న పార్టీని పడగొట్టాలని ప్రతిపక్షంవారు పథకంపన్ని వారీ రేటు పెరిగేలా చేశారన్నారు కాదు, వెనక ఏదో విదేశీ హస్తం ఉందన్నారు. ఇటు ఏదో కుట్రో అటు కెజిబి పథకమో ఏదో ఉందన్నారు ఏదో తెల్సుకొనేందుకు రెండు కమిషన్లను కూడా వేశారు. ఆ కమిషన్లు రిపోర్టులు ఇచ్చాయో లేదో తెలీదు అసలేం జరిగిందో కూడా తెలీదు, మొత్తానికి ఆర్రూపాయిల కిలో ఉల్లిపాయలు కాస్తా ఏకంగా బజార్లోంచే మాయం అయిపోయాయి. వాటి ఉత్పత్తిమీద, కష్టకొద్దీ ఏవో టాక్సులు వేశారు సబ్సిడీలు తీసేశారు. ఆఖరికి వాటిని పండించకూడదనే నిషేధం కూడా వేసినట్లే ఉన్నారు....

అంతే-తర్వాత ఉల్లిపాయలంటూ ఎరగం మేం!" అన్నాడు వెదరామ్ గతాన్ని అంతా గుర్తు తెచ్చుకొంటూ.

*With best compliments from :*



Phone : 63258

# FREEDOM PRINTERS

**THE EMPRESS OF IMPRESSIONS**

1-1-261/10, Anil Bhavan
Chikkadpally,
Hyderabad-500 020.

"ఉల్లిపాయలు తెస్తేఏం చెద్దామండీ' అనడిగింది మీనాక్షి.

వేదరామ్ నవ్వాడు: "ఏమో, మరి ఈ పిల్లలు లేచివెళ్ళి అక్కడ క్యూలో నిలబడ్డా వాళ్ళెంత ఇస్తారో మరి. దాన్ని బట్టిగదా ఇద్దరూ చెరో కిలో తెస్తే-ఓ రెండు రోజుల అవేతిందాం-ఉల్లిపాయి పకోడీ, ఉల్లిపాయ పులుసు- ఉల్లిపాయ బంగాళాదూంపలకూర ఉల్లికారం వేసిన వంకాయకూర...."

"చాల్లెండి లిస్టు! ఇన్నిటికి సరిపడేన్ని వీళ్ళుతెస్తారనే నీనమ్మకం? స్మగుల్డ్ గుడ్స్ అంటున్నారు. వాటిని పట్టుకొన్నారు అంటున్నారు ఏముంది. దేశంలో అందరు పెద్దలు మిగిల్చినవే కదా మనకు-చచ్చుపీ పుచ్చుపీ!" అంది మీనాక్షికి.

"సర్లే....ముందుమీ రులేవండిరా వాళ్ళు లేచివెళ్ళి ఉల్లిపాయలకూనలో నిలబడండి! ఎన్ని ఇస్తే అన్నీ తీసుకొనిరండి?...."అని పిల్లల్ని తొందర పెట్టాడు వేదరామ్.

జీవితంలో మొదటిసారి ఉల్లిపాయిల్నితిన గలుగు తాంతదా అనే ఆశలో కదిలారు పిల్లలు.. జేబులో తలో అయిదువందలూ వేసుకొని!

మధ్యాహ్నం పన్నెండు దాటింది.

రెండయింది.

ఇంటికి ఇంకా ఎవరూ చేరుకోలేదు.

మీనాక్షి ప్రాణం ప్రాణంలోలేదు.

"ఏమిటండీ - పిల్లలు ఉదయమనగా వెళ్ళారు. ఇంతవరకూరాలేదు మీరొకసారి వెళ్ళి చూసివస్తారా. ఏం?"

వేదరామ్‌కు దిగాల్గానే ఉంది. ఎప్పుడు రావాల్సినవాళ్ళు! ఇంకా రానేలేదు. అక్కడ అంత పెద్దక్యూలు ఉండి ఉంటాయా? ఇంత ఆలస్యం అయిందంటే క్షణం వేదరామ్ మనసుకీడు శంకించింది. వెళ్ళటమా, మాన టమా అని ఎంతో ఆలోచించారాయన.

ఐదొందలతో వెళ్ళి. వాళ్ళను వెతికి పట్టు కోవటం ఏమంత తేలికైన పనిగాదు.

మరో అరగంట ఆగితే వాళ్లే వచ్చే అవ కాశం ఉందనుకొన్నాడు వేదరామ్. అసలు వాళ్ళు రావటం లేటవుతున్న కొద్దీ మధ్యా హ్నపు ప్రోగ్రాం అంతా అప్‌సెట్ అయి పోతూ ఉంటుంది.

వాళ్ళు గనుక మధ్యాహ్నానికి ముందే వచ్చి ఉంటే పకోడీలు వేడివేడిగా వేయించు కొని తిని ఉండాల్సిన ప్రోగ్రాం ఉంది.

ఇంకో అరగంటో, గంటో ఆలస్యం అయితే ఆప్రోగ్రాం ఇంక రద్దుచేసు కోవాల్సిందే! ఇకమిగిలేది రాత్రికి ఉల్లి పాయలపులుసు, వగైరాలు!


ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షల కోచింగులో
నూతనాధ్యాయం సృష్టించిన

విజ్ఞాన ట్యుటోరియల్స్

బాడీపేట, గుంటూరు.

యాజమాన్యం

సృజనాత్మక శక్తితో స్పందించే ఆధునిక యుగపు యువతరాన్ని తయారు చేయడానికి ప్రాథమిక విద్యలో వినూత్న పోకడలను ప్రవేశ పెడుతూ ఈ సంవత్సరం ప్రారంభించిన సంస్థ.

విజ్ఞాన్ లిటిల్ పబ్లిక్ స్కూల్

లక్ష్మీపురం - మెయిన్‌రోడ్ - గుంటూరు.

ఇంగ్లీషు - తెలుగు మీడియంలో విద్యాబోధన, హాస్టలు వసతి కలవు.

వేదరామ్‌కు నిరసం వచ్చింది-

మరో అరగంట తర్వాతకు - వేదవల్లి ఇంటికి వచ్చేసింది. ఉత్తేజితంతో.

"ఏమయిందమ్మా అనిగారు" వేదరామ్, మీనాక్షి ఇద్దరూ ఒకేసారి.

వేదవల్లి క్షణం ఆగి అంది ఆ క్షణం లోనే ఆమె ఆ రోజుటి పడ్డ శ్రమ ఎంతో వేదరామ్, మీనాక్షి లకు అర్థం అయింది-" ఏమిటోనండీ. వెధవ ఉల్లిపాయలు! మీరంటారు చూడండి కొండపల్లి బొమ్మలు లాటివన్నీ అని అలా ఉందనిపించింది దీనికి తోడు ఆ క్యూలలో ఉండే వాళ్ళకు టీకాఫీలు, సోడా లస్సీ జిలేబీ... అబ్బో- ఈ గలాటా కోసం అక్కడ! వీళ్ళందరికీతోడు- పోలీసులు. వాకీటాకీంతో. చేతిలో లాటీ తుపాకులతో.

"ఏమిటి ఇందతా దానికోసమే?-" అడిగింది మీనాక్షి ఆశ్చర్యంగా

"ఆ - ఇదంతా ఒక్క ఉల్లిపాయల కౌంటర్ దగ్గరే! మిగిలిన అన్ని కౌంటర్లు దాదాపు ఖాళీగానే ఉన్నాయి!... అందరూ ఇలాగే ఉల్లిపాయలు లేని ఎన్నో వారాలు పూర్తి అయి ఉంటుందని వచ్చి ఉంటారు. ఆ రష్ చూస్తే నాకు చికాకేసింది. మనీష్‌కు చెప్పి వచ్చేశాను. ఇంకో గంట నిలబడితేగానీ మోక్షం చిక్కేలా లేదు-ఇంతా చేసి ఎంత ఇస్తున్నారు-తలకో అరకిలో! ఎన్నాళ్ళో తినకుండా ఉన్నాం. ఇపుడు మాత్రం ఏం కొంప మునిగిపోతోంది!" అంది వేదవల్లి కొంచెం నిరాశతో, కొంచెం నిస్పృహతో.

మీనాక్షికి ఆశ్చర్యంగా ఉంది-కాలికాలం అని ఎవరన్నారోగాని నిజంగా అలా ఉంది పరిస్థితి! "ఉల్లిపాయలకోసం క్యూ లేమిటి? అక్కడ పోలీసులేమిటి? అయినా అంత మంది జనం అక్కడ గుమిగూడాతుంటే... ఎంతగా మొహం వాచిపోయారో వాటికోసం ప్రజలు.

- విదప కాలం వచ్చేసిందన్న మాట! వీర బ్రహ్మం ఈ సంగతి చెప్పారో లేదో గానీ.... ఆ రోజులు మాత్రం వచ్చేశాయ్!

—వేదరామ్‌కు ఎంతో నిరాశగా ఉంది పాతికేళ్ళ తర్వాత మళ్లీ తినగలుగుతున్నాం కదానుకొంటే.... ఇదేమిటి ఇలా అయింది.

క్షణం తర్వాత తానే అంది వేదవల్లి మళ్లీ" ఏమిటో మీరింత చెపుతున్నారు కానీ.... వాటిని చూస్తే ఏ రుచీ పచీ ఉండేలా కనపడటం లేదునాకు! పైగా పైన అంతా నల్లగా కుళ్ళిపోయినట్లుగా...."

"అదేమిటమ్మా-ఉల్లి పాయల్ని చూస్తే తళతళ మంటూఉంటాయి. బహుశా ఇక్కడికన్నీ కుళ్లవే వచ్చాయి కాబోలు.... పోన్లె, ఇంటికి వచ్చేసి మంచిపనిచేశావ్!"


- అతని ద్రాక్షలు పుల్లన. ఆ సామెతకు నిజమైన అర్థం ఏమిటో వేదరామ్‌కు ఆరోజే తెలిసింది.

—అరగంట తర్వాత మనిష్ కూడా వచ్చేశాడు, అక్కడ పరిస్థితి మరీ అధ్వాన్నం అయిందంటూ. "ఏమిటి ఉల్లిపాయలు తినక పోతే కొంపేం మునిగిపోదూ. అంటూ.

వేదరామ్, మీనాక్షి ఏమీ అనలేదు. ఉల్లిపాయలు దొరకక పోతే దొరక్కపోయాయి కనీసం క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చారనే తృప్తిగా అనుకున్నారు,

- సాయంత్రం వార్తా ప్రసారంలో ఆరోజు కపూర్ హాల్ దగ్గర బాష్పవాయు ప్రయోగం, ఆ తర్వాత కాల్పులు జరిగాయని, అందులో ఆరుగురు చనిపోయారని చెప్పారు. ఫలితంగా ఉల్లిపాయల అమ్మకాన్ని నిషేధించినట్లు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిందట.

—పిల్లలిద్దర్ని ఒకసారి చూసుకొని దీర్ఘంగా నిట్టూర్చుకొన్నాడు వేదరామ్. ★




## తత్త్వ 'మసి'

ఈ తోటలోని ద్రాక్షల
అలిగా
నా ఎండల్ని త్రాగీ త్రాగీ
నల్లగా బలుస్తున్నాయి!

ఈ అడివిలోని కార్మికోణులు
ఆర్తిగా
నా వాళ్ళని తిటీ తిటీ
భయంకరంగా లావెక్కుతున్నాయి!

ఈ ఇంటిలోని వందికొక్కులు
వైరిగా
నా అక్షరాన్ని పీల్చి పీల్చి
తెల్లగా ఉబ్బుతున్నాయి!

అయినా-
మువ్వింకా చూస్తూ విల్పున వ్రేంనేస్తం?
నీ కమ్రుద్దల్ని అగ్నిగోళాలుగా మార్చి!
నీ చూపుల్ని గొడ్డళ్ళుగా చేసి!
నీ కాళ్ళని కత్తులుగా దూసి!

పడాల రాములు